విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాదాపూర్, ఫిబ్రవరి 11 : వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు విద్యుత్ సమస్యలు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చందానగర్ సబ్ స్టేషన్ పరిధిలోని పలుచోట్ల నూతన ఫీడర్లను ఏర్పాటు చేయడంతో ఆయా ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు చందానగర్ ట్రాన్స్‌కో ఏఈ దీప్తి తెలిపారు. 11 కె.వి. మార్తాండనగర్ ఫీడర్ పరిధిలోని మార్తాండనగర్, న్యూహఫీజ్ పేట్, హనీఫ్ కాలనీలో ఉదయం 10 :30 నుంచి 3:30 గంటల వరకు, 11 కె.వి. ఆదిత్య ఇంపీరియల్ హైట్స్ ఫీడర్ పరిధిలోని ఆదిత్య ఇంపీరియల్ హైట్స్, వినాయక నగర్, ప్రకాశ్ నగర్ ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి 3:30 గంటల వరకు, 11 కె.వి. ప్రేమనగర్ ఫీడర్ పరిధిలోని న్యూ న్యూ హఫీజ్ పేట్, ప్రేమనగర్ ఏరియా అంతట, ప్రేమనగర్ బీ – బ్లాక్ వంటి ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు.

మాదాపూర్ : ఫీడర్ మరమ్మతుల కారణంగా అల్లాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్ కో ఏఈ రాకేశ్ గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా 11 కె.వి. వివేకానంద నగర్ ఫీడర్ పరిధిలోని రైల్వే ట్రాక్ సమీపంలో, బావార్చి లైన్, వివేకానంద నగర్ కమ్యూనిటీ హాల్, శివ డి.టి.ఆర్. సమీపంలో, వివేకానంద నగర్ రోడ్డు నం.5 – 9 వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ

బాలానగర్, ఫిబ్రవరి 11 : జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో కూకట్‌పల్లి డిపోకు చెందిన ఇద్దరు కండక్టర్లు ప్రతిభ కనబరిచారు. మంగళవారం కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచిన కండక్టర్లు శ్రీదేవి మంజులను శాలువా తో సన్మానించారు. జనవరి 31 నుంచి ఈ నెల నాలుగు వరకు జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ సాధించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ రాజేశ్వరి లతోపాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

పైసా వసూలేనా..పనులు చేయరా..?

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 11: జీహెచ్ఎంసీ అధికారులు ప్రజల వద్ద పైసలు వసూలు చేయడమే తప్ప.. క్రీడాకారులకు వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ భువనవిజయం గ్రౌండ్‌ను ఎమ్మెల్యే అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రౌండ్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇండోర్ షటిల్ కోర్టులో మూత్రశాలలు, తాగునీరు, విద్యుత్ సమస్యలు ఉన్నాయని క్రీడాకారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి కాలేదని ఓపెన్ జిమ్‌లో పరికరాలు పాడైపోయాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ విభాగం అధికారులు క్రీడాకారుల వద్ద ప్రతినెల డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప.. క్రీడా ప్రాంగణాలలో వసతులను కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని మండిపడ్డారు. ఇండోర్ షటిల్ కోర్టులో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు

గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్, గ్రీనరీ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. గ్రౌండ్ ప్రాంగణంలో కొనసాగుతున్న ఓపెన్ జిమ్‌లో పరికరాలన్నీ పాడైపోగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని వీటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. పార్కులో వాచ్‌మెన్‌ను పెట్టాలని దీని పర్యవేక్షణ బాధ్యత అసోసియేషన్ సభ్యులు చూసుకోవాలని సూచించారు. క్రీడా ప్రాంగణంలో సమస్యలన్నిటిని పరిష్కరించాలని.. చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డీఈ శంకర్, ఏఈ శ్రీనివాస్, స్పోర్ట్స్ డైరెక్టర్ వీరానంద్, నాయకులు పవన్, రాజేశ్, లక్ష్మీరాజు, సాయి శ్రీనివాస్, పాతూరు గోపి, రంగమోహన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


భువన విజయం గ్రౌండ్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు

పరిష్కరించడంలో ముందుండాలి

అల్లాపూర్, ఫిబ్రవరి 11 : స్థానిక సమస్యలు పరిష్కరించే దిశగా ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరించడంలో సంక్షేమ సంఘాలు ముందుండాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కబీర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మూడోసారి ఘనవిజయం సాధించిన జోసెఫ్ కిరీటం మంగళవారం కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జోసెఫ్‌ను అభినందించిన ఎమ్మెల్యే, స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీ : నర్సాపూర్ సమీపంలోని పలుగుమీది పోచమ్మ దేవాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూజలు చేశారు. మంగళవారం అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు... ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

చెరువులను రక్షించడం మన బాధ్యత

నిజాంపేట్‌లోని చెరువులను పరిశీలించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, ఫిబ్రవరి 11 : చెరువులు, కుంటలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, నిజాంపేట్‌లోని శ్రీరామ్ కుంట, దుర్గ చెరువులను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. పర్యావరణం పరిరక్షణ, సమీప కాలనీ ప్రజల ఆహ్లాద వాతావరణ కోసం ప్రతి ఒక్కరు చెరువులను కాపాడుకోవాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లకాలంలో మిషన్ కాకతీయ పథకం ద్వారా పలు చెరువులు, కుంటలను అభివృద్ధి పరిచామన్నారు. స్థానికంగా ఉన్న హనుమాన్ ఆలయ, కనకాల మేడలమ్మ ఆలయంలో పూజలు చేశాచారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, మేనేజర్ పవన్ ఏఈ ప్రవీణ్, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, నిజాంపేట బీఆర్ఎస్అ ధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ , మాజీ కార్పొరేటర్లు, మాజీ కో–ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

అల్లాపూర్ : శ్రీ వివేకానంద నగర్ వార్డు కార్యాలయంలో ఆరోగ్య జీవన్ సంస్థాన్ యాక్టివేషన్ ట్రీట్మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారు మెగా క్యాంపు ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ సబీహా బేగం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాస రావు, తుంగం శ్రీనివాస్, సుదర్శన్ ముదిరాజ్, పిల్లి అశోక్ పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీకి కార్పొరేటర్ నామినేషన్

కేపీహెచ్‌బీ కాలనీ : జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. ఆయనను బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రతిపాదించగా.. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

దుండిగల్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణ అన్నారు. పలువురు బీఆర్ ఎస్ కార్యకర్తలు, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మాజీ కౌన్సిలర్లు, సంక్షేమ సంఘాల నాయకులు మంగళవారం శంభీపూర్ లోని ఆయన కార్యాలయంలో కలిశారు. కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు బండారి మహేందర్ యాదవ్, అర్కల అనంత స్వామి పాల్గొన్నారు.

నిందితునికి జీవిత ఖైదు

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి11 : పోలీసులపై హత్యాయత్నం చేసిన వ్యక్తికి జీవిత ఖైదు ఖరారైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి ఎల్లమ్మబండలో నివాసం ఉండే కరణ్ సింగ్ ఓ హత్య కేసులో నిందితుడు. ఆ కేసులో నిందితున్ని పట్టుకునేందుకు 2023 జనవరిలో పోలీసులు ఎల్లమ్మబండలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిందితుడు పోలీసులపై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఘటనలో కానిస్టేబుల్ రాజు నాయక్, విజయలకు తీవ్ర గాయాలయ్యాయి. దీనిపైఅప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు సాగించారు. చార్జి షీట్ అనంతరం కూకట్పల్లి కోర్టులో హాజరుపరచగా నిందితుడు కరణ్ సింగ్‌కుకు మంగళవారం జీవిత ఖైదుతో పాటు 15 వేల జరిమానా విధించారు

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

శేరిలింగంపల్లి : కొండాపూర్ లోని రాఘవేంద్ర కాలనీలో కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న వ్యభిచార గృహంపై గచ్చిబౌలి పోలీసులు, సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU) పోలీసులు సంయుక్తంగా మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో విటులు అశోక్, రామోజా ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. మహిళలను స్టేట్ హోమ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిర్వాహకుడు విక్కీ పరారీలో ఉండగా, సబ్ ఆర్గనైజర్లు దేబాశిశ్, వెంకయ్య, వెంకన్నబాబును అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా..

శేరిలింగంపల్లి : గచ్చిబౌలి కార్పొరేటర్‌గా నాలుగేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో సీనియర్ , యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు గంగాధర్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వ్యక్తి అదృశ్యం

దుండిగల్, ఫిబ్రవరి 11: కుటుంబంలో చోటు చేసుకున్న మనస్పర్థలు కారణంగా ఓ వ్యక్తి ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఘటన దుండిగల్ పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ కు చెందిన సీహెచ్ మారతమ్మ తన కొడుకు రాజు (32) తో కలిసి ఐదేండ్ల క్రితం నగరానికి వచ్చి దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్ పల్లిలోని పోచమ్మ లాదేవాలయం వద్ద ఉంటున్నారు. రాజుకు రెండేండ్ల క్రితం కేజీయాతో వివాహమైంది. ఈ నెల 1న ఇల్లు ఖాళీ చేసే విషయంలో తల్లి, భార్యతో రాజు గొడవపడ్డాడు. అనంతరం ఎవరికీ చెప్పకుండా ఇంట్లోంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు రాజుకు ఫోన్ చేసినా స్పందన రాలేదు. పరిసర ప్రాంతాలు, బంధువులు, స్నేహితులు ఇండ్లలో ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో మంగళవారం దుండిగల్ పోలీసుకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బలవంతపు వసూళ్లకు పాల్పడవద్దు

బాలానగర్, ఫిబ్రవరి 11: ట్రాన్స్‌జెండర్లు బలవంతపు వసూళ్లకు పాల్పడకుండా సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని బాలానగర్ సీఐ నరసింహరాజు అ న్నారు. మంగళవారం పీఎస్ ప్రాంగణంలో ట్రాన్స్ జెండర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. పెండ్లిళ్లు, పేరంటాలు, కూడళ్లలో ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వ ఉ పాధి అవకాశాలు పొందేందుకు ప్రయత్నాలు చేయాలని సూచించారు. హైదరాబాద్ సిటీ పోలీసులు ట్రాన్స్ జెండర్లను ట్రాఫిక్ నియంత్రణ వలంటీర్లుగా నియమించిందని గుర్తు చేశారు. ట్రాన్స్ జెండర్లు కనీస విద్యారత లేకపోవడంతో భిక్షాటనకు అలవాటు పడుతున్నారని పేర్కొన్నారు. ఓపెన్ స్కూళ్లలో విద్యాభ్యాసం చేయవచ్చని సూచించారు. కొందరు సెక్స్ వర్కర్లుగా అవతారం ఎత్తి దుర్భర జీవితాలు గడుపుతున్నారని వాపోయారు.

సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

మియాపూర్, ఫిబ్రవరి 11: శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమిషనర్ ఇలంబర్తి హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ట్రాఫిక్ సీపీ జోయస్ డేవిడ్, జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి సహా ప్రాజెక్టు విభాగం, ఇతర అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఐఐటీ, గచ్చిబౌలి ,రాడిసన్ జంక్షన్ వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీకరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఐఐటీ జంక్షన్ వద్ద కొత్తగా నిర్మించబోయే ఫ్లై ఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జడ్సీ ఉపేందర్ రెడ్డి కూడళ్ల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్‌కు వివరించారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ.. కూడళ్ల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధిపరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఐఐటీ జంక్షన్లో చేపట్టనున్న ఫ్లై ఓవర్, అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న బల్దియా కమిషనర్ ఇలంబర్తి

ఆర్టీసీ కాలనీలో దొంగతనం

మియాపూర్, ఫిబ్రవరి 11: ఇంట్లో ఎవరూ లేనిదీ చూసి తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి రూ .2000, 3 తులాల వెండి ఎత్తుకెళ్లిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. మియాపూర్ సీఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ పీఎస్ పరిధిలోని ఆర్టీసీ కాలనీకి చెందిన హర్ష ప్రైవేట్ బ్యాంక్ లో పనిచేస్తున్నాడు.ఆదివారం హర్ష ఇంటికి తాళం వేసి మీర్ పేట్‌లోని బంధువుల ఇంటికి వెళ్లాడు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉన్నది. దీంతో హర్ష ఇంట్లో దొంగలు పడ్డారని గుర్తించి పరిశీలించిగా బీరువాలోని 2000, 3 తులాల వెండి దొంగలు ఎత్తికెళ్లినట్లు గుర్తించాడు. హర్ష మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అక్కడ ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా నలుగురు గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడినట్లు సీసీ కెమెరాల్లో కనిపించింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు..

మియాపూర్ పీఎస్ పరిధిలోని విశాల ఉడ్స్ విల్లాస్‌లో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి యత్నించి విఫలమై వెనుదొరికిన ఘటన చోటు చేసుకున్నది. జిల్లాల్లోకి దొంగతనంగా ప్రవేశించిన నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ఇండ్లలోకి చొరబడేందుకు విఫలయత్నం చేశారు తమ ప్రయత్నం ఫలించకపోవడంతో వెనుతిరిగారు. ఈ ఘటనపై సీసీ కెమెరాలు పరిశీలించిన కాలనీవాసులు మేనేజ్‌మెంట్‌తో తమ ఆందోళనను వ్యక్తం చేశారు .అయితే ఇదే బృందం ఆర్టీసీ కాలనీలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడి ఉండవచ్చన్న అనుమానాలను మియాపూర్ పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. కాగా వెస్సెల్లా విల్లాస్‌లో ఘటనపై ఫిర్యాదు అందనట్లుగా పోలీసులు చెబుతున్నారు.

మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్న వ్యక్తి, విక్రేత అరెస్టు

మాదాపూర్, ఫిబ్రవరి 11: అక్రమంగా మాదకద్రవ్యాలను విక్రయిస్తున్న నిందితులను డీటీఎఫ్ శంషాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ లోని మాల్దా జిల్లాకు చెందిన ఏ1 నిందితుడు అలియుల్ గంజాయి సరఫరా చేస్తున్నాడు. ఉత్తర బెంగాల్ మాల్దా కు చెందిన ఏ2 నిందితుడు నసిముల్ బ్రౌన్ షుగర్, హెరాయిన్ ను విక్రయిస్తున్నాడు. ఈనెల10 న రాత్రి అలియుల్ మాల్దా జిల్లాలో గ్రాముకు రూ. 1500 ఉత్పత్తులను కొనుగోలు చేసి హైదరాబాద్ గచ్చిబౌలిలోని నానాక్ రాం గూడకు వచ్చాడు. వినియోగదారులకు రూ. 5 వేల చొప్పున విక్రయించడానికి లేబర్ కాలనీలోనే నసిముల్ కు డెలివరీ చేశాడు. ఈ క్రమంలో పీటీఎఫ్ శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, ఈఎస్ శంషాబాద్ కృష్ణప్రియ ఆదేశాల మేరకు శంషాబాద్ డీటీఎఫ్ బృందం నానక్ రాం గూడ లోని సుమధుర ఓలింపస్ లేబర్ కాలనీలో నివాసం ఉంటున్న నిందితుల గదిలో బృందం దాడి చేయగా వారి వద్ద హెరాయిన్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో వారి వద్ద నుంచి 41 గ్రాముల బ్రౌన్ షుగర్, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ బృందం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బంది ఫక్రుద్దీన్, మల్లేశ్, నెహ్రూ, నిఖిల్, శాయ శంకర్, శేఖర్ ఉన్నారు.

దూర విద్య ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 11: ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ)లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పీజీఆర్ఆర్సీడీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ జీబీ రెడ్డి తెలిపారు. యూజీసీ నిబంధనల మేరకు వివిధ కోర్సులకు ప్రతి ఏటా రెండు దఫాలుగా ప్రవేశాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా రెండో దఫా మార్చి 31వ తేదీ వరకు ప్రవేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. వివిధ పీజీ, యూజీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులతో కలిపి మొత్తం 72 ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ కోర్సులను అందిస్తున్నట్లు వివరించారు. కోర్సుల వివరాలు, నిబంధనలు, ఫీజు వివరాలు తమ వెబ్ సైట్ www.oucde.netలో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అందులో లాగిన్ అయి దరఖాస్తు ఫారం నింపాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఫీజు, కోర్సు ఫీజు, పరీక్ష ఫీజులను ఆన్‌లైన్ విధానంలోనే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 88861 11690, 040–27097177, 040–27098350 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఈ నెల17 నుంచి సెల్ట్ తరగతులు

ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో ఈ నెల 17వ తేదీ నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సవీన్ సౌడ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్ మెంట్' పేరుతో నిర్వహించే రెండు నెలల కోర్సుకు ప్రతిరోజూ ఉదయం ఆరున్నర నుంచి ఎనిమిది గంటల వరకు ప్రత్యేక బ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు 79899 03001, 98497 52655 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కుంభమేళా మృతులకు సంతాపం

ఎంపీ ఈటలకు ఫోన్‌లో విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా : మహాకుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఒకే కుటుంబానికి చెందిన నాచారం రాఘవేంద్రనగర్ వాసులు ఏడుగురు ఎన్‌హెచ్–30రోడ్డుపై వారు ప్రయాణిస్తున్న మినీ బస్సు సిమెంట్ లోడుతో వస్తున్న లారీని ఢీకొట్టగా అందులో ప్రయాణిస్తున్న నాచారం రాఘవేంద్రనగర్‌కు చెందిన ఏడుగురు మృత్యువాతపడ్డారు. విషయం తెలుసు కున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం లో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించడంతో పాటు మృతదేహాలకు త్వరగా పోస్ట్‌మార్టం నిర్వహించి నగరానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ ఈటలకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సమాచారం అందజేయాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌కు ఎమ్మెల్యే సూచించారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నాక్లయింట్లు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, వారి ఒక ఏరియా ఆఫీస్ చందానగర్ వద్ద ఉన్న వారు తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, బాచుపల్లి మండలం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి గ్రామం వద్ద గల సర్వే నెం.13/A, 13/B & 14/Bలో 300 చ.గజాలు విస్తీర్ణం ప్లాట్ నెం.50ఏ నిర్మించబడిన, 75 చ.గజాలు (300 చ.గజాలు విస్తీర్ణపు భూమిలో) విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, (కామన్ ఏరియా మరియు కార్‌పార్కింగ్‌తో సహా), 2100 చ.అ.బిల్టప్ ఏరియాతో, మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.101 కు సంబంధించి కోదూరి సునీల్ కుమార్‌కు అడ్వాన్స్ ఇచ్చుటకు ఫైల్ నెం. 70013000003667లో రుణం పరిశీలించుటకు ప్రతిపాదిస్తున్నారు. లింక్ డాక్యుమెంట్/లలో ఒకటి అనగా శ్రీమతి జి.జానకి రాధ సూర్య ప్రభావతి పేరున ఎమ్.త్రివేణికి ఎగ్జిక్యూట్ చేయబడిన, డాక్యుమెంట్ నెం.9411/2004గా ఎస్ఆర్ఓ, మేడ్చల్ సమక్షంలో నమోదైన, 27.05.2004 తేదీనాటి సేల్‌డీడ్ పోయినది మరియు దొరకలేదని నాక్లయింట్లకు తెలియజేయడం జరిగినది.

సదరు ఆస్తికి సంబంధించి ఏవిధమైన క్లెయిమ్‌లు లేదా నాక్లయింట్లనే అడ్వాన్స్ చేయబడే రుణం కొరకు ఏదేని అభ్యంతరం కలిగిన ఎవరైనా వ్యక్తి / వ్యక్తులు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా వ్రాతపూర్వకంగా వాటిని దిగువ సంతకందారుకు తెలియజేయవలెను. లేనిచో కోదూరి సునీల్ కుమార్ పేరున రుణ దరఖాస్తును నాక్లయింట్లు పరిశీలించరు. ఆ తరువాత